"అవున్ సార్ ఉం....కొడుకు. ఇన్నేళ్ళనుంచి నమ్మకంగా పని చేస్తున్నాను. ఒక్కొక్కసారి షాపు మొత్తం నా మీదే వదిలేస్తాడు సార్. 'చంద్రయ్యా! దుకాణం భారం నీది. తేల్చినా ముంచినా నువ్వే.' అన్నాడు తండ్రి. వ్యాపారంలో కిటుకులు ఏమీ తెలియని కొడుక్కి అన్నీ నేర్పాను సార్. వాడు సూదిలా వచ్చి దబ్బనంలా తయారయాడు సార్. గొర్రెకు బెత్తెడు తోక అన్నట్లు అన్ని ఏళ్ళనుంచి నా జీతం 300 రూపాయలే. ప్రొద్దున 8 గంటలకు వెళితే రాత్రి తొమ్మిది పదింటికి గాని విడువడు. బజార్లో ధరలు విపరీతంగా పెరిగిపోయాయి జీతం పెంచమంటే-గాడిద కొడుకు- 'నీ యిష్టం..! ఉంటే ఉండు లేకపోతేపో. జీతం మాత్రం అంతే.' అంటున్నాడు. ఏం సేటూ అంటే ఆ ముసలి సచ్చినోడు తండ్రి నోరు విప్పడు....లేదు సార్! దీనంతటికన్నా ఒక దుకాణం స్వంతంగా పెట్టుకోవాలని చూస్తున్నాను. డబ్బు కోసం చూస్తున్నా. సర్దుబాటైతే దుకాణం నుంచి వెళ్ళి వేరే బిజినెస్ చేయాలనుకుంటున్నా సార్. వేరే పెడ్తేనే గిట్టుబాటుతుంటుంది."

"ఎంతకు పెడతావేంటి."

"అదే ఆలోచిస్తున్నా సార్."

"ఒక ఇరవై వేలకు పెడతావా? పెడితే చెప్పు నేను కూడా పార్టనర్‌గా ఉంటాను.

"అంత పెట్టుబడి నేనెక్కడి నుంచి భరించగలను సార్."

"పోనీ పది వేలకు పెడతావా?"

"పది వేలలో ఏం సరుకు వస్తుంది సార్" తల గోక్కున్నాడు చంద్రయ్య.

"మరి?"

"అదే ఆలోచిస్తున్నా సార్. ఆరు నూరైనా నూరు ఆరైనా దీపావళికి దుకాణం పెట్టి తీరాలి సార్."

"సరే బాగా ఆలోచించి నాకు చెప్పు వస్తాను.

"మంచిది సార్. నమస్తే"

"సార్‌కేం తక్కువ మొన్న నలభై వేలకి ప్లాట్ మాట్లాడుతున్నారు" అన్నతో రహస్యంగా చెప్పాడు భైరయ్య.

* * *

"సార్ వున్నారామ్మా?"

"ఎవరూ నువ్వా చంద్రయ్యా! ఏంటిలా వచ్చావు?"

"ఆ.. హ....ఏం - లేదు - సార్ తో కాస్త మాట్లాడుదామని" నసిగాడు చంద్రయ్య.

"పరవాలేదులే ఆయనతో నేను చెబుతాను" ధైర్యం ఇచ్చింది జయ.

క్రితం రాత్రి-కిళ్ళీ బడ్డీ దగ్గర తనకి కృష్ణమూర్తికి జరిగిన సంభాషణ వివరించాడు చంద్రయ్య

"దానికే ఇంత ఇదవుతున్నావా! సార్ రాగానే అలాగే చెబుతాను. నువెళ్ళిరా!"

"ఏదో మీ దయ గరీబోన్ని నేనొక అయిదు వేలు పెడతాను మిగతాది...సార్"

"చెబుతానన్నానుగా నువ్వెళ్ళిరా."

"వస్తానమ్మా నమస్తే."

"నమస్తే"

ఉసూరుమంటూ నిట్టూర్చింది జయ. తనకు తెల్సు- భర్త దగ్గర పట్టుమని పది రూపాయలు లేవు. నెల జీతం తెచ్చి తనకే ఇస్తారు. అందులోంచి ఇంటి కిరాయి 150/- పాన్ షాపుకి 100/- చేతి ఖర్చుకి 50/- మూడొందలు మళ్ళీ అడిగి తీసుకుంటారు (అలా ఇచ్చి తీసుకోవటంలోనే అతడికి తృప్తి) మిగిలిన దాంతో తను సంసారం గడుపుకు రావాలి. అటువంటిది పదివేలు పెట్టుబడి పెడతాననటం- ఒక విధంగా నవ్వు. మరొక విధంగా కోపం వచ్చింది జయకు.

మొన్న ఒకసారి ఫ్రెండ్స్‌తో ఇళ్ళ ప్లాట్ గురించి మాట్లాడుతున్నారు.

"ఆరు వేలకు ఒక ప్లాట్ సార్ నేనొకటి తీసుకున్నాను" అన్నాడు కొత్తగా వచ్చిన కుర్ర క్లర్కు.

"అలాగా- అయితే మాకో రెండు ప్లాట్లు మాట్లాడిపెట్టవోయ్" అంటున్నాడు కృష్ణమూర్తి.

"రెండెందుకు గురూ" అంటున్నాడు మరో కొలీగ్.

"మీకు తెలియదు సార్. డబ్బు వుండాలే కాని నాల్గు తీసుకున్నా నందగ లేదు. అసలు తీసుకోవాలి సార్. అది మరో రెండేళ్ళకి మనం అమ్ముకుంటే ప్లాట్‌కి ఇరవై వేలు ధర పలుకుతుంది. అసలు ఈ బిజినెస్ మీద లక్షాధికార్లు అయిన వాళ్ళు చాలా మంది ఉన్నారు సార్! అంతెందుకు మన ఆఫీసులో లస్కర్ ఉండేవాడు. ఈ మధ్యనే ట్రాన్స్‌ఫర్ అయి వెళ్ళిపోయాడు. చూడు ఆయన నాల్గేళ్ళ క్రితం పది రూపాయల చొప్పున 600 గజాల ప్లాట్ బస్‌స్టాండ్ దగ్గర తీసుకున్నాడు. ఇప్పుడు దాన్ని 90 వేల రూపాయలకు అమ్మేశాడు. ఆరువేలెక్కడ 0 వేలెక్కడ. 84 వేలు లాభం."

"అబ్బా!" ఆశ్చర్యపడ్డాడు కృష్ణమూర్తి.

"అవును సార్. రెండేళ్ళ క్రితం 100 రూపాయలకు గజం ఉన్న జాగా ఇప్పుడు గజంకు 300 రూపాయలు. దీనిలో ఉన్నంత లాభాలు ఎందులోనూ లేవు. అందుకే మొన్న మన ఆనందరావ్, బాబూరావ్ చెరెండు ప్లాట్లు తీసుకున్నారు. మీరు తప్పకుండా తీసుకోండి సార్. పిల్లలున్నారు వాళ్ళ పెళ్ళిళ్ళ ఖర్చులకి బాగా ఉపయోగపడతాయి."

"అలాగే చూద్దాం. సరే ఉంటా."

"అలాగే సార్."

అంతా వింటున్న తనకి ఏదీ బుర్ర కెక్కటం లేదు. రేపటికి కిరసనాయిల్ ఎలాగా? బియ్యంకూడా దగ్గిర పడుతున్నాయ్ అనే దిగులుతో బుర్ర పనిచేయటం లేదు.

"ఏమండీ కిరోసిన్ అయిపోయింది" ఫ్రెండ్స్ వెళ్ళిపోయిన తర్వాత భర్తతో అంది జయ.

"ఏం చెయ్యనురా జయా! నా దగ్గర ఏడు రూపాయలు ఉన్నాయి. ఇదిగో అయిదు రూపాయలు తీసికొని రాములుగాడితో తెప్పించు."

"ప్లాట్ గురించి మాట్లాడుతున్నారు. డబ్బెక్కడిదేంటి?" అయిదు రూపాయలు అందుకుంటూ నవ్వుతూ అడిగింది జయ.

(21వ పేజీలో చూడండి)

IATA

**With Best Compliments From**

*"For a fare deal ........" dial*

"మీ ప్రయాణ సౌకర్యాలకు, వసతులకు మమ్మల్ని సంప్రదించండి. మీ రక్షణే మా కర్తవ్యం"..........

**SKYLINE INTERNATIONAL TRAVEL CORP.,**

307 East 44th. Street Suite 514
New York, N.Y. 10017

*All domestic and International Travel.*
*Prompt and Excellent Service.*
*Competative Air Travel Fares.*

For more information please call:-
Mr.VIVIAN or
Mr.CHALAPATHI N.RAO
Chairman

Tel : 212-573-9016
212-370-9392
Telex : (ITT) 4941370
(answer back) SKYLINE

బిగించిన పిడికిలి -3

"అదా నీ సందేహం. సందేహించకు మమ్మా ఈ కృష్ణమూర్తిని జయమ్మా. కృష్ణ ఎప్పుడూ నీనుంచి ఏదీ దాచడు జయా."

"మరి....?"

"అది బ్రతకటానికి కావాల్సిన రంగు. నల్లురిలో ప్రెస్టేజీగా, దర్జాగా బ్రతకటానికి కావాల్సిన హంగు మనకు లేదు అంటే ఎవ్వరూ సహాయం చెయ్యరు సరి కదా చిన్న చూపు చూస్తారు. మన బ్రతుకులోని ప్రతీ అడుగుని చూచి చూచి వాటికి ఏవేవో అర్థాలు కల్పించి కామెంట్ చేసినవ్వుతూ నవ్విస్తూ మనని ఏడిపిస్తారు. ఉన్నవాడు వెల తక్కువ వస్తువు వాడితే, "సింపుల్ నేచర్" అంటారు. అదే లేనివాడు వాడితే "పూర్ ఫెలో ఏం చేస్తాడు పాపం" అంటారు. ఆ పాపం అనేపదం వుందే అందులో అర్థం విప్పి చెప్పటం ఎవరి తరం కాదు. ఉన్న వాడు వంద రూపాయలు అప్పు అడిగితే అతగాడు అడిగిందే అదృష్టంగా భావించి గబుక్కున తీసి ఇస్తారు. అదే లేనివాడు అప్పు అడిగాడా జేబులో వంద రూపాయలు వున్నా "సారీ" అంటారే తప్ప అయిదు కూడా అప్పు ఇవ్వరు.

"బిగించిన పిడికిలిలో ఏ వస్తువుందని చెప్పి అయినా నమ్మించవచ్చు. అదే తెరచిన చేతిలో ఏముందో అందరికీ తెల్సిపోతుంది. కాబట్టి మన బ్రతుకులు ఎప్పుడూ గుప్పిట మూసి ఉంచాలి తప్ప తెరచి ఉంచకూడదు...."

భర్తలో మరో కొత్త మనిషిని చూస్తూ 'ఇతను తను ఎరిగిన కృష్ణమూర్తేనా? తన ప్రాణానికి ప్రాణమైన భర్తేనా' అనుకుంది జయ.

అంకితం
(మధ్యతరగతి కుటుంబ దంపతులందరికీ.)
—శ్రీమతి జె. సరోజా ఆనంద్

# పిల్లకాకి

(డిటెక్టివ్ కథ)

- ప్రణవి



నెహ్రూ జూలాజికల్ పార్క్ లోకి లైనుగా వెళుతున్నారు పిల్లలందరూ. ముందూ, మధ్యన, వెనక వారి వారి క్లాస్ మిస్ లు వున్నారు.

ప్రతి సంవత్సరం "వీనస్ కాన్వెంటు" పిల్లలు యిలా రావడం పరిపాటి. ఆ కాన్వెంటులో సీటు దొరకడం సామాన్యులకు అసాధ్యం. లక్షాధికార్లు, లక్షలు సంపాదించగలవాళ్ళ పిల్లలు మాత్రమే అక్కడ చదువుతున్నారు వారి అంతస్థుకు తగినట్లు ఫీజుంటుంది. ఆ ఫీజుకు తగినట్లే క్రమశిక్షణ, విద్యాబోధన వుంటుంది

పిలలకు అక్కడ వున్న జంతువుల గురించి వారి క్లాస్ టీచర్లు వివరంగా చెబుతున్నారు

అంతలో వారితోపాటే లోనికి వచ్చిన ఒక యువకుడు, యింకా తేలిక భాషలో పిల్లలకు బాగా అర్థమయ్యేలా, రకరకాల ఫోజులు పెడుతూ జూ లోని వాటిని గురించి చెబుతున్నాడు. పిల్లలు కూడా అతను చెప్పే పద్ధతికే ఆకర్షితులయ్యారు.

తానొక గైడ్ననీ, కనుక తననే పిల్లలకు చెప్పనియ్యమనీ, టీచర్లని కోరాడు. అదే చాలనుకొని టీచరు సరేనన్నారు.


అతను జంతువుల పుట్టుపూర్వోత్తరాలు, వాటి ఆహార విహారాలు అహ్లాదంగా పిల్లలను నవ్విస్తూ, కవ్విస్తూ మరీ వినిపిస్తున్నాడు.

ఓ చిన్నబాబు సరిగ్గా నడవలేకపోతున్నాడు. అతనిని టీచర్ చెయ్యి పట్టుకుని నడిపిస్తుంది. తనకు యివ్వమంటూ ఆ బాబు చెయ్యి అందుకోబోయాడు గైడ్ "బాబు మీ అంత స్పీడుగా నడవలేడు! పైగా భాగ్యనగరం జమిందారుగారి యేకైక మనవడు" అంది.

"అమ్మమ్మో! జమిందారుగారి మనవడే! నురి కింద నడిపిస్తారేంటండీ! నే యెత్తుకుంటా రా నాన్నా!" అంటూ బాబును యెత్తుకొనే, ముందు నడుస్తూ పక్షులు, కోతులు, నెమళ్ళు, కొంగలు బాతులు ఖడ్గమృగాలు, ఏనుగులు, యెలుగుబంట్లూ చూపుతూ వివరిస్తున్నాడు.

పులుల విభాగానికి వచ్చారు. అన్నీ వివరిస్తున్నాడు. అంతలో యెక్కడినించోకొని తేబడిన ఒక 'తెల్లపులి' బోనులో కనిపించింది. దానిని యింకా పులులదొడ్డిలోకి పంపలేదు. చక్రాలున్న బోనులోనే వుంది. ఒక పనివాడు దానిని మరొక అరలోనికి పంపి పెంటికలు యెత్తుకున్నాడు గైడుదాన్ని గురించి అడిగి అతనిచేతిలో రెండురూపాయలనోటు పెట్టాడు. మెల్లిగా పిల్లలను దగ్గరకుపిలిచి పులినిగురించి వివరించాడు. పనివాడిని బోను బయ


# You have a friend



# FOR YOUR EVERY BANKING NEED

## STATE BANK OF INDIA

NEW YORK BRANCH
460 PARK AVENUE
NEW YORK, NY 10022
PHONE: (212) 371-5600

FLUSHING BRANCH
42-08 MAIN STREET
FLUSHING, NY 11355
PHONE: (212) 445-3900

MEMBER F.D.I.C.

* OUR SPECIALITY – BANKING BY MAIL *

SERVICES OFFERED

INTERNATIONAL BANKING
DEPOSIT ACCOUNTS
LETTERS OF CREDIT
COLLECTIONS
FOREIGN EXCHANGE

CHECKING ACCOUNTS
– Regular
– Business
– Money Market Account

INVESTMENT ACCOUNTS
– Money Market Certificates
– Certificate of Deposit

LOANS
Lines of Credit for
– Individuals
– Business

OTHER SERVICES
– Remittances/fund transfers by drafts, mail transfers and wire transfers

టకి రమ్మని తన చేతుల్లోవున్న బాబుతోసహా బోనులోకి దూరాడు. పులిని కవ్వించి గాండ్రింప జేశాడు. కొందరు ఆ గాండ్రింపుకి భయపడితే, మరికొందరు సంబరపడ్డారు. టీచర్లు కూడా సంతోషంగా చూస్తున్నారు.

అంతలో లోనుండి బయట కటకటాల తలుపుని, వక్కసారిగా కిందికి లాగాడు. లోపలి అరలోని కటకటాల తలుపుని కొంచెం తెరిచాడు.

అదిచూచి టీచర్లు కెవ్వుమన్నారు. పనివాడు పరారయ్యాడు. పిల్లలు భయభ్రాంతులయ్యారు.

గైడ్ వక టీచరుని పిలిచాడు. 'నేను చెప్పినట్టు చెయ్యకపోతే యీ బాబుని తెల్లపులికి బలిచేస్తాను!" అంటూ బాబుని కాస్త తెరిచిన తలుపుకేసి చూపాడు.

పులి గాండ్రుమంది. బాబు కెవ్వుమన్నాడు.

"నో! నో! ప్లీజ్ నో! యేంచెయ్యాలో చెప్పు!" గుండె అదిరేలా అరిచింది టీచర్!

బాబుతో సహా గైడు పులిబోను మొదటి అరలో వున్నాడు. రెండవ అరలో కొత్త 'తెల్లపులి' గాండ్రుమంటూంది. తాళాలు పడని కటకటాల తలుపు తెరచి, బాబుని లోపల పారెయ్యడానికి వీలుగా వుంది

టీచర్లు గగ్గోలుపెట్టారు. పిల్లలు గందరగోళంతో చెల్లాచెదరవుతున్నారు. ఈలోగా చూడడానికి వొచ్చిన జనం కూడా అక్కడ గుమికూడసాగారు.

ఈ బాబు తల్లిదండ్రుల్ని వెంటనే రప్పించు-వక్క పోలీసు కూడా రాకూడదు యే మాత్రం నాకు అనుమానంకలిగినా జమీందారుగారి యేకైక మనుమడు తెల్లపులికి ఆహారం అయిపోతాడు ఖబడ్దార్!" గైడ్ అన్నాడు.

"అలాగే! అలాగే కానీ బాబునియేం చెయ్యకు" యేడుపునాపుకుంటూ అంది టీచర్.

వెంటనే పరుగుపెట్టింది. రిసెప్షన్‌లో జరిగింది చెప్పి, అక్కడినించే ఫోన్ అందుకుంది. ప్రిన్సిపాల్‌కి జరిగింది యేడుస్తూ చెప్పింది. బాబుని ఆ దొంగ గైడ్ చేతికిచ్చినందుకు ప్రిన్సిపాల్ చివాట్లు పెటారు.

మరో అర్ధ గంటలో జూ ముందు ఆగింది. జూ గేట్లు మూయబడ్డాయి జనాన్ని బయటకు పంపేస్తున్నారు.

వీనస్ కాన్వెంట్ ప్రిన్సిపాల్ బాబు తల్లి దండ్రులను వెంటబెట్టుకొచ్చారు. అది తెలుసుకొని కారుని లోపలికి పోనిచ్చారు.

పిల్లలంతా యేడుస్తున్నారు చెట్ల కింద. టీచర్లు పరుగు పరుగున యెదురొచ్చారు

యేడుస్తున్న బాబు తల్లిని, ఆందోళన చెందుతున్న తండ్రిని, ప్రిన్సిపాల్ వెంటబెట్టుకొని పులిబోను దగ్గరకు తీసుకొచ్చారు. "ఇదుగో! బాబు పేరెంట్సు వచ్చారు!" అంది టీచర్.

అప్పటికే రుమాలును మూతి, ముక్కు కనబడకుండా కట్టుకున్న గైడ్ బాబుని చూపి, తల్లితండ్రులను దగ్గరకు రమ్మన్నాడు అక్కడున్న జనమంతా, తల్లితండ్రులు మినహా వెళ్ళిపోవాలన్నాడు.

వారు కోరిన మీదట అంతా వెళ్ళారు!

"ఈ పులి బోనుని మీ కారుకి కట్టి గోల్కొండ వైపు తీసుకెళ్ళండి! నేను ఆపమన్న చోట ఆపండి!" ఆజ్ఞాపించాడు.

బాబు శ్రేయస్సు దృష్ట్యా, మౌనంగా గైడ్ ఆర్డర్లను శిరసావహించారు

కారు సాగింది. గేటు దాటింది. రోడ్డు అందుకుంది. గోల్కొండ దాటిపోయింది. నిర్మానుష్యంగా వున్న వక మరుగు ప్రాంతంలో కొచ్చేసరికి గైడ్ ఆజ్ఞతో కారు ఆగింది.

"బోనును యిక్కడ విడిచి, వెంటనేవెళ్ళి అయిదు లక్షల రూపాయలు బ్రీఫ్ కేస్‌లో పెట్టుకుని చీకటిపడకముందే రావాలి. ఆయుధాలు తేకూడదు పోలీసులకు చెప్పకూడదు! డబ్బు ఒక్క రూపాయకూడా తగ్గకూడదు, వాటితోపాటు వక పెద్ద తాడు. ఒక కారు కావాలి. ముందు నాకు తాడు యివ్వాలి. దానిని యీ లోపల తలుపుకు కట్టి మీబాబును బోనులోవుంచి, నేను బయటికి వస్తాను. తాటికొన నా చేతిలో వుంటుంది. కార్లో స్టీరింగ్‌ముందు బ్రీఫ్ వుండాలి. నేను కారెక్కి లెక్కచూస్తాను. సరిగ్గా వుంటే నేను కార్లో వెళ్ళిపోతాను. మీరు బాబుని బోనులోనుంచి తీసుకెళ్ళండి! యేమాత్రం తప్పు జరిగినట్లు నాకు అనుమానం కలిగినా, తాడు లాగుతాను. తెల్లపులి బాబు వున్న బోనులోకి వచ్చి, మీబాబుని.." అంటూండగా "వద్దూ! వద్దూ! అంతమాట వద్దు! నీకు అయిదు లక్షలు కాదు పదైనా యిస్తాను. నా బాబుని వదిలెయ్యి!" తల్లి యేడ్చింది.

"సరే! వెళ్ళండి! బీకేర్ ఫుల్"

కారు నుంచి పులి బోను వేరు చేసి, కార్లో సిటీ కేసి బయలు

క్రౌరల్ శాండ్‌బర్గ్ వద్దకు ఓ యువ నటుడు వెళ్ళి, తాను ప్రదర్శించనున్న ఒక నాటకాన్ని చూడవలసినదిగా అదే పనిగా ప్రాధేయ పడ్డాడు. అది గొప్ప నాటకం అనీ, తాను అద్భుతంగా నటిస్తాననీ తన నటనపై ఆయన అభిప్రాయం చెప్పమనీ కోరాడు. చివరికి శాండ్‌బర్గ్ ఆ నాటకానికి వెళ్ళాడు అయితే నాటకం రెండవ రంగం పూర్తికాకముందే ఆయన నిద్రలోకి జారిపోయాడు. నాటకం పూర్తయిన తర్వాత యువ నటుడు, శాండ్‌బర్గ్ వద్దకు వెళ్ళాడు.

"నాటకం చూస్తూ మీరెలా నిద్రపోగలిగారు? నా నటనపై మీ అభిప్రాయం తెలుసుకోవడానికి నేను కుతూహల పడుతున్నానని మీకు తెలుసుగదా?" అన్నాడు కోపాన్ని అణిచిపెట్టుకొంటూ.

అందుకు శాండ్‌బర్గ్ తాపీగా అన్నాడు! "నిద్ర కూడా అభిప్రాయాన్ని తెలియజేస్తుంది!"

●

రౌండ్ టేబుల్ సమావేశాలు ఇంగ్లండులో జరిగే రోజుల్లో, గాంధీజీ ఆ సమావేశాల్లో పాల్గొని వస్తూ తాను ఎక్కిన కార్లో బెర్నార్డ్‌షాను కూడా ఎక్కించుకున్నాడు. కారు డ్రైవరు అందాన్ని, హుందాతనాన్ని చూసి షా ఎంతో మెచ్చుకొని, కారు దిగి వెళ్ళేముందు డ్రైవర్‌కు ఒక షిల్లింగును కానుకగా ఇచ్చాడు. కొద్ది రోజుల తర్వాత షా, మహాత్మాగాంధీని మరొకసారి కలుసుకున్నాడు. అప్పుడు షాకు తెలిసింది ఆ కారు డ్రైవరు భారతదేశంలోని ఒక సంస్థానాధీశుడని!

— కొడిమెల శ్రీరామమూర్తి, ఏలూరు


CORAL & JADE NOVELTY
80-35, 159TH ST., JAMAICA N.Y. 11432
22KT JEWELRY FROM MADRAS, DELHI & LONDON

BANGLES: GOLD, PEARLS, MEENA
EAR RINGS, PENDANTS RING SET
ALSO SETS IN PRECIOUS STONES
MANGALSUTRAS, VARIETY OF
JHUMKA EAR RINGS AND
WEDDING SETS

PRESENT PRICES FROM $ 15.70 TO $ 19.50 PER GM.

OM PENDANTS WITH LAXMI, DURGA
GANESH, HANUMAN, SAI BABA ETC.
BABY RINGS & CHAINS, GENT'S RINGS
ALL PURPOSE CHAINS, AND MANY
MORE TO CHOOSE FROM

24 KT BANGLES & CHAINS

ALL READY TO WEAR JEWELRY

FASHION JEWELREY SETS (G.P)
WITH RICE SHAPE PEARLS, COLORED CUBIC ZIRCONIA, CRYSTAL SETS
SETS WITH SEMI PRECIOUS STONES & MANY NECKLACE DESIGNS
OVER 100 DIFFERENT KIND OF EAR RINGS TO CHOOSE FROM

OPEN 7 DAYS BY APPOINTMENT ONLY

SHANTA BHAT (718) 591 5154
APPROX. 3 MILES FROM HINDU TEMPLE, FLUSHING.

MAIL ORDERS ACCEPTED.

## పిల్లకాకి – 3

దేరారు-తల్లిదండ్రులు.

* * *

అంతా విని కాసేపు ఆలోచించాడు డిటెక్టివ్ గౌతమ్. "సరే! మీ బాబుకి యెలాంటి అపాయం కలక్కుండా కాపాడాలి! అంతేగా?" అడిగాడు.

"అవునండి! యెంత ఖర్చయినా పర్వాలేదు! పోలీసులు రాకూడదు! బాబు మాకు క్షేమంగా దక్కాలి!" తండ్రి అన్నాడు.

"మీరు వెంటనే వెళ్ళి ఆ అయిదు లక్షల రొక్కాన్ని తీసుకొని యిక్కడికే రండి!-అతను అడిగినట్లు మనం కారు కూడా యివ్వాలికదా? కనుక రెండు కార్లు తీసుకెళదాం! మిగతా ప్లాను నేను చెబుతాను!" అన్నాడు డిటెక్టివ్ గౌతమ్.

"అలాగే!" అంటూ వారు వెళ్ళగానే. గౌతమ్ తనకారులో రివ్వున బయటికి దూసుకుపోయాడు.

* * *

గంట గడిచేసరికి బాబు తల్లి దండ్రులు. అయిదు లక్షలు బ్రీఫ్ కేస్‌లో పెట్టుకొని. గౌతమ్ ఆఫీసుకు వచ్చారు. అతని టేబులు మీద బ్రీఫ్ పెట్టారు.

"దీంట్లో అయిదు లక్షలున్నాయిగా?" అడిగాడు.

అవునన్నాడు తండ్రి.

"ఇప్పుడు మీరు వెంటనే బయలుదేరి. అతనిని కలిసి. ఒక చిన్న అబద్ధం ఆడాలి! కొంచెం డబ్బు తక్కువైందని. అందువల్ల మా బావమరిదిని ఆ తరిగిన డబ్బు తీసుకురమ్మన్నానని. ఈ సంగతులేవీ అతనికి చెప్పలేదని వాడిని మీరు నమ్మించాలి! మీరు వెళ్ళిన అయిదు నిమిషాలకి నా కారులో ఈ బ్రీఫ్‌ని తెస్తాను! అతను కోరిన విధంగా ఇద్దాం! మిగతా పనులు నేను చేస్తాను! ఓ.కే? ....మీరు బయల్దేరండి" గౌతమ్ అన్నాడు.

"మీరు త్వరగా రావాలి! లేకపోతే వాడు....?"

"డోంట్ వర్రీ! మీరు బయల్దేరండి!" సాగనంపాడు గౌతమ్.

* * *

అనోటా అనోటా యీ బ్లాక్ మెయిల్ వార్త జంటనగరాల్లో పాకిపోయింది. సిటీ పోలీసుకి కంప్లయింటు రాలేదు.

బాబు తల్లి దండ్రులను చూచి. కొండంత ఆశతో బోనులో కూర్చున్న గైడ్ బాబుతో సహా లేచి నిలబడ్డాడు.

కారు బోను దగ్గర ఆపి. తల్లిదండ్రులు దిగివచ్చి. గౌతమ్ చెప్పిన మాటలు చెప్పారు.

గైడ్ మండిపడ్డాడు. దీంట్లో యేదో కుట్ర వుందన్నాడు. బాబుని పక్కచేత్తో పైకి లేపి. పులికి దగ్గరగా చూపించాడు. అది ఆకలి మీదుందేమో. గాండ్రుమంటూ పంజా విసిరింది. బాబుతోపాటు. తల్లి "బాబూ!.... వద్దు! వద్దు!" అంటూ తల బాదుకుంది.

తండ్రి ఎన్నో విధాల నచ్చచెప్పాడు. గైడ్ అడిగిన తాడు కూడా తెచ్చామని. దానిని అతనికి అందించాడు.

కుర్రవాడిని బోనులోనే వదిలాడు గైడు. వాడు యేడుస్తూ. నలుమూలలా పరిగెత్తసాగాడు. వాడు వెళ్ళినవైపే పరుగుపెట్టింది తల్లి యేడుస్తూ.

గైడు పులి బోనుకు తాడు కట్టి. ఆ కొనలు చేత్తో పట్టుకొని. కాస్త లాగి చూదాడు. లోపలి తలుపు కదిలింది. 'ఓ.కే' అనుకున్నాడు.

అంతలో గౌతమ్ కారు వచ్చి పక్కన ఆగింది. గైడ్ బాబుని దగ్గరకు తీసుకున్నాడు. గౌతమ్ కారు దిగాడు. తన వద్ద పిస్తోలు. తదితర ఆయుధాలు లేవని ఋజువు చెయ్యమన్నాడు గైడు. అలాగే అన్నీ చూపాడు గౌతమ్. డబ్బు గురించి అడిగాడు గైడు.

"గౌతమ్ బ్రీఫ్‌కేసు పులిబోను దగ్గరకు తెచ్చి. బ్రీఫ్‌కున్న గుడ్డకవరు తొలగించి. పైన అద్దంలోంచి కనిపిస్తున్న డబ్బుల కట్టని చూపాడు! "అయిదు లక్షలు! లెక్కపెట్టుకో!" అన్నాడు.

అంతలో తండ్రి ఆ బ్రీఫ్ తీసుకొని తనకారు స్టీరింగు ముందు పెట్టాడు గైడ్ కోరిక ప్రకారం.

గైడ్ వారిని దూరంగా వెళ్ళమన్నాడు. తర్వాత బాబుని బోనులో వదిలి వాడియేడుపును లెక్కచెయ్యకుండా. బయటి

### "పాషాణా యత్ర పూజ్యంతే<br>రమంతే తత్ర దానవాః"

ముక్తి నడుక్కోవచ్చు
కూతురుకి మొగుణ్ణడుక్కోవచ్చు
లాటరీలో లక్ష లడుక్కోవచ్చు
వ్యాపారంలో లాభా లడుక్కోవచ్చు
నల్ల డబ్బు ఖర్చయ్యే మార్గా
లేవైనా అడుక్కోవచ్చు

కనబడని దేముణ్ణి
కనబడీ కనబడని కోరిక లెన్నైనా
అడుక్కోవచ్చు

పుడిసెడు గంజి కోసం
పట్టెడు మెతుకుల కోసం
మనిషిని మని షడుక్కోవడం నేరం!

దేవాలయ ప్రాంగణంలో
మసయ్యే మానవత్వం
రాళ్ళు పూజింపబడే చోట
ఆడుకొనే దానవత్వం

అద్దంలో బొమ్మకు అలంకారం దిద్దే
ఈ తంత్రకిందులు వ్యవస్థలో
అన్నీ వైరుధ్యాలే
అన్నీ వైషమ్యాలే.

— కల్లూరి భాస్కర్


Century 21®

REALTOR® MLS®

**ANN CAIAZZO REALTY, INC.**
623 Georges Road
North Brunswick, New Jersey 08902
Business (201) 246-2220
Residence (201) 297-7422

FOR YOUR EVERY REAL ESTATE NEED

- o Buying a home
- o Selling a home
- o Commercial and Investment property
- o Relocation assistance

**MURALI B. MANIKONDA**
Sales Associate

*Each Office is Independently Owned and Operated*



28

**WITH BEST COMPLIMENTS FROM**

*DR.PRASAD R.GUDAVALLI*

*AND*

GOOD CARE NURSING AGENCY

SUITE 1412, 1 Hanson Pl,
BROOKLYN, N.Y. 11243

(718) 622-4300

## పిల్లకాకి – 4

తలుపు తెరుచుకొని. బయటపడి. వెంటనే తలుపుమూసి. ఆ తాడు చేత్తో పట్టుకొని. కారు డోర్ తెరిచాడు. సీటుమీద బ్రీఫ్ వుంది.

ఒకసారి నలువైపులా పరిశీలించాడు. తల్లి దండ్రులు. గౌతమ్ దూరంగా నిలబడి చూస్తున్నారు బాబు బోనులో అల్లాడి పోతున్నాడు. పులి గాండ్రిస్తూంది.

ఓ చేత్తో తాడు పట్టుకుని. వో కన్ను బయట పరిసరాల మీద వేసి. మరో చేత్తో బ్రీఫ్ తెరిచి. లోపల చెయ్యిపెట్టాడు.

మరుక్షణంతో 'ఝుయ్' మంటూ తేనెటీగలు లేచి. అతని చెయ్యి ముఖం చుట్టుముట్టి. కుట్టసాగాయి. అదే సమయంలో రెండు త్రాచు పాములు అతని చేతిమీద పడే. పడే కాటేశాయి. వాటిని చూచి. "అమ్మా! అమ్మా! నేను చచ్చాను బాబోయ్!" అంటూ చేతిలోని తాడు వదిలి. కిందకు ఒరిగిపోయాడు.

కొంచెం సేపయ్యాక. తల్లిదండ్రులూ. గౌతమ్ పరుగున వచ్చి బోనులోని బాబుని బయటకు తీసి. బోను వెలుపల తాళం వేశారు బాబుని తల్లి గుండెలకు హత్తుకుంది.

గైడ్‌ని కుట్టి తేనెటీగలు యెగిరిపోయాయి. రెండు పాములూ జారుకున్నాయి. బ్రీఫ్‌ని మూసి. వెనుక సీట్లో పడేసి. గైడ్‌ని పక్కకి జరిపాడు గౌతమ్.

"మీరు వెళ్ళాక నేను కోరలు పీకిన రెండు త్రాచులను కొని. బ్రీఫ్‌లో వేశాను. ఒక తేనెపట్టు మధ్యలో యిరికించి. కింది అరలో డబ్బు పేర్చాను అదే వాడికి చూపాను! దట్సాల్! సింపుల్! వీడు చావడు అనుభవంలేని "పిల్ల కాకి". హాస్పిటల్‌కి తీసుకెళ్ళి. ఆ పైన పోలీసులకు అప్పగిస్తా! మీరు పదండి! మీ డబ్బు మా యింట్లో భద్రంగా వుంది!" అన్నాడు గౌతమ్.

రెండు కార్లూ సాగాయి.

— ప్రణవి

## ఎండ మావులు

అందేట్లు కన్పించి
అందని ఆకాశం
చేజిక్కినట్లు చిక్కి
చెయిజారు అవకాశం!

ఇవి రెండూ కూడ
ఎండమావుల వలె
నిండు ఆశలెదలో
పండించి పండించి

కట్టకడకు మన
కన్నులలో శూన్యపు
కలుపు మొక్కలనే
కన్పింపచేస్తాయి!

– విపుల

N. SETHIA (N.Y.), INC.

IMPORTERS OF BURLAP & HEMP
EXPORTS - YOU ASK, WE WILL SUPPLY

*Vivek Bendre*
VICE PRESIDENT

310 MADISON AVENUE, SUITE 704
NEW YORK, N.Y. 10017
TEL: 212/557-1114/15/54
TLX: WU 128250

## చివరకు తేలింది!

రాజకీయ పార్టీలు
బ్రిటన్ అమెరికాల్లో—ద్వైతం
రష్యా చైనాల్లో—అద్వైతం
ఫ్రాన్స్ ఇండియాలలో—
విశిష్టానేకత్వం
ఏ పార్టీ స్టోన్ అయితేనేం
ప్రజల ఫ్రూట్స్ రాలగొట్టానికి!

—విష్టల వెంకటరావు

718-899-5959

OPEN SEVEN DAYS A WEEK

ALI ENTERPRISES

AUDIO VIDEO OUTLET, INC.

73-08 37TH AVENUE, JACKSON HTS. NY 11372

TV'S, VCR'S, MAJOR APPLIANCES, ETC. (110-220 VOLTS)

RETAIL . WHOLESALE . EXPORT

MAIL ORDERS EXECUTED PROMPTLY

BIGGEST EXPORTER OF 220 VOLTS APPLIANCES TO INDIA

SPECIAL DISCOUNTS FOR TFAS MEMBERS

# అహార్య సిద్ధి - విశ్వనాథ పావని శాస్త్రి

నాలుగు వీధులవతల ఉన్న పిన్నత్త గారింటికి పేరంటానికి వెళ్ళింది కొత్తగా కాపరానికొచ్చిన ఊర్మిళ బాగా పొద్దు పోయింది. పేరంటాళ్ళు అట్టే మంది లేరు. ఎవరెవరో ఒక్కొక్కరే వస్తున్నారు, వెళ్తున్నారు. చిన్నాడపడుచు చిరునవ్వు నవ్వుతూ కాళ్ళకి పసుపు రాస్తోంది.

ప్రక్కన కూర్చున్నావిడతో మాటలు కలుపుతూ, "మిమ్మల్నెక్కడో చూసినట్టుందండీ? మీ రెక్కడ వుండేది?" అని అడిగింది ఊర్మిళ.

ఆవిడ నవ్వుతూ, "ఎక్కడ చూసుంటారు? మాది ఢిల్లీ. నాల్గు రోజుల క్రితమే 'ట్రాన్స్ఫర్' అయి ఈ ఊరు వచ్చాము. మూడో రోడ్డులో చివరి డాబాలో వుంటున్నాము" అంది.

"అలా చెప్పండి మావక్క వీథే మీది" అని "మీ పేరు" అకిగింది ఊర్మిళ.

"మోహిని" చెప్పిందావిడ.

"మీకు తగిన పేరు" అని తనగలు చేతి రుమాల్లో కడుతూ "మీవారేం చేస్తుంటారు?" అడిగింది ఊర్మిళ.

"ఇంటెలిజెన్స్ ఆఫీసరు". లేవడానికుప క్రమించింది మోహిని.

తనూ లేస్తూ "నా పేరు ఊర్మిళ.' మా వారు డాన్స్ కాలేజీ ప్రిన్సిపాలు" ఆవిడ అడక్కపోయినా చెప్పింది ఊర్మిళ.

"అలాగా? వారి పేరు?" ఆసక్తిగా అడిగింది మోహిని. "వెళ్ళొస్తా నత్తయ్యా" అని లోపలికో కేకేసి భర్త పేరు చెప్పింది ఊర్మిళ.

"అంటే.... దట్ డాన్సింగ్ డైనమైట్ లక్ష్మణ్ కాదుగదా?" అంది మోహిని కళ్ల పెద్దవి చేసి.

నడుస్తున్న ఊర్మిళ తల ఓరగా తిప్పి కనుకొనల నుంచి అదోక విలాసంగా చూస్తూ "ఔనాయనే!" అంది.

మోహినికళ్ళల్లో హఠాత్తుగా వంద మెరుపులు మెరిసినాయేమోనని అనిపించింది ఊర్మిళకి

మోహిని మొదలెట్టింది: "మీవారూ, మావారూ చాలా దగ్గరి స్నేహితులండీ! మీవారు ఆ మధ్య ఒకసారి ఢిల్లో ప్రోగ్రాంకి వచ్చినపుడు మా యింట్లోనే దిగారు! ఆయన సత్యభామ వేషం! ఓహ్! ట్రెమండస్! పిచ్చెక్కిపోయారనుకోండి ఢిల్లీలో మొగాళ్ళంతా. ఆయన మొగాడంటే మొదట నేను నమ్మలేకపోయాను సుమండీ. చివరికి ప్రోగ్రాం అయిపోయి రాత్రికి యింటికి వస్తూంటే నమ్మక తప్పింది కాదు గాని...."

'ఇంకా నయం....' ఊర్మిళ స్వగత మందహాసం.

మోహిని చెప్పుకుపోతోంది: "మీకు తెలుసో తెలీదో కానీండి. ఆయన చీర కడతారు! అబ్బ! సుపర్బ్! అసలు ఆడవాళ్ళు అందరూ ఆయన్ని చూసి నేర్చుకోవాలని నా అభిప్రాయం. ఏదో మా ఆయన బలవంతంమీద కట్టడమేగాని. నాకప్పటిదాకా చీర కట్టడమే రాదంటే నమ్మండి. ఆయనున్న రెండ్రోజులూ ఒక్కో స్టైల్ ఆయన కట్టి చూపించడం. నేను నేర్చుకోవడం. యిదే పని."

ఊర్మిళలోని స్త్రీ సన్నగా యిబ్బందిగా కదిలింది.

"ఇప్పుడీ కట్టిన స్టయిల్ ఉందే! ఇది మాత్రం ఎంత ప్రైసిచేసినా నావల్ల కాలేదు. చివరికి ఆయనే ఎంతో శ్రమపడి తనే నాల్గయిదుసార్లు విప్పి నాకు కడితేనేగాని నాకు రాలేదు. ఇప్పుడెలా వుంది? బాగా కుదిరిందా?"

మైగాడ్! ఊర్మిళకి మతిపోయింది. చీకట్లో చిలిపిగా అడిగినట్లుంది మోహినిని చూస్తే.

ఊర్మిళ నుంచి వెంటనే సమాధానం రాకపోయేసరికి "ఏమండీ! బాలేదా?" నిరాశగా అడిగింది మోహిని.

"ఎబ్బెబ్బే! అదేం లేదండి బ్రహ్మాండంగా వుంది మీ విగ్రహానికి. మీ అందానికి తగిన 'స్టైల్'. "ఎప్పుడూ ఇదే కట్టండి."

ఉపచారానికి అన్నా. ఏదో యిబ్బందీ, అసూయా ధ్వనించాయి ఊర్మిళ గొంతులో.

"మీరు చాలా కలుపుగోలుగా, ఎంత చక్కగా మాట్లాతారండీ!" అని. "ఈ రోడ్లోనేనా మీ యిల్లు?" అడిగింది మోహిని

"ఔనండి! ఇహనే ఉంటాను!!" అని మళ్ళీ కలుద్దాం అన్నట్టుగా ఓ నవ్వు నవ్వింది ఊర్మిళ.

"పదండి నేనూ వస్తాను. ఇంతదాకా వచ్చి మీ యిల్లు చూడకుండా వెళ్ళడమా? ఆయన రావడానికి ఇంకా టైముంది లెండి" అంది మోహిని. ఆహ్వానించాలని తన కనిపించకపోయినందుకు సిగ్గు పడిపోయింది ఊర్మిళ. మోహినిని తీసుకెళ్ళి తన భరకి వచ్చిన ఎవార్డులూ, బిరుదులూ

---

"ఒసేవ్, నీకు రోజురోజుకూ మతి మరపు ఎక్కువైపోతోందిసుమీ. మొన్నటికి మొన్న మార్కెట్ కెళతానని. ఆ బ్రహ్మచారి సుబ్రావ్ ఇంటికెళ్ళావ్. నిన్న గుడికని సినిమాకెళ్ళావ్" వస్తూనే విరుచుకు పడ్డాడు ప్రొఫెసర్ వరధ్యానం.

"ఈ సంగతి మీ ఆవిడకి చెప్పండి. మాకు చెప్పేం లాభం?" అంది అవతల వీధిలో వుంటున్న తాయారు.

●

రాజు. రాణి పాపక్కలో కూచున్నారు.

రాణి : రాజూ. నీకో గుడ్ న్యూస్. త్వరలో నువ్వు తండ్రివి కాబోతున్నావు?

రాజు : రాణీ. నీకూ ఓ గుడ్ న్యూస్. నన్ను ప్రమోషనుమీద హెడ్డాఫీసుకేశారు.


# FORTH MARKETING

143-01 HOLLY AVENUE
FLUSHING, NEWYORK - 11355

GROWERS ** WHOLESALERS ** RETAILERS
*of all Tropical Vegetables & Fruits*

FRESH VEGETABLES JUST PLUCKED FROM GARDEN AVAILABLE EVERY WEEK

DRUMSTICKS ••• PAPRI ••• EGG PLANT ••• BITTER GOUARD
LONG BEANS ••• WINTER MELON ••• CHINESE SQUASH
INDIAN SQUASH ••• PICKLE MANGOES
FRESH CURRY & CORRIANDER LEAVES
AND MANY MORE

**VISIT OUR STORE WHERE QUALITY COUNTS MORE AND COSTS LESS**

*Monday thro Friday : 9a.m. to 7 p.m.*
*Saturday, Sunday & Holiday : 9a.m. to 8p.m.*

We are just located adjacent to the
HINDU TEMPLE SOCIETY OF NORTH AMERICA

(718) 445-5700 Bus. (718) 353-7678 Res.

## ఆహార్యసిద్ధి—2

బహుమతులూ, తన యిల్లూ అన్నీ చూపించింది. బెడ్ రూమ్ చూస్తూ మోహిని చొరవగా టేబుల్ మీదవున్న లక్ష్మణ్ ఫొటో ఫ్రేముని చేతుల్లోకి తీసుకుని "ఓహ్!" అంటూ మంచం మీద పడుకుంది.

ఆశ్చర్యం వేసింది ఊర్మిళకి. ఏమిటీవిడ వింత ప్రవర్తన? తన భర్తతో ఎంత పరిచయం ఉంటేమటుకు తన దగ్గర యిలాగా ప్రవర్తించడం? ఇలాగా మాట్లాడటం? ఛీ! సిగ్గులేకపోతే సరి! అయినా పరాయి మగాడి చేత చీర కట్టించుకునే ఆడది యిలా కాక యింకెలా ప్రవర్తిస్తుంది. అయినా ఆ పరిచయం చీర వరకేనో, యింకా.... ఛీఛీ! ఈవిడెలాటిదయినా తన భర్త అలాటివాడా? కాదే! అయినా ఈ మగాళ్ళని నమ్మమన్నదెవర్లే!!

ఊర్మిళ అలా అనుకుంటూండగా, "రియల్లీ హీ ఈజ్ మార్వెలస్! కదూ! ఊర్మిళా?" అంది మోహిని, పరవశంగా లక్ష్మణ్ ఫొటో గుండెలకి హత్తుకుంటూ.

అరికాలి మంట నెత్తికెక్కింది ఊర్మిళకి— "చూడండి మోహినీదేవిగారూ! ఎరక్కపోయి మిమ్మల్ని పలకరించాను. మీరు చాలా అందగత్తెలేగాని, మీకు ఎక్కడ, ఎలా "బిహేవ్" చెయ్యాలో తెలిసినట్లులేదు. ఇప్పటికే చాలా పొద్దుపోయింది. మా ఆయన వచ్చే వేళయింది. మీ ఆయనకూడా వస్తారేమో? ఇహ లేద్దామా?" మర్యాదతో కూడిన ఒక విసురుంది ఊర్మిళ కంఠధ్వనిలో.

మోహిని దిగ్గున మంచంమీంచి లేచి, "ఎవరే మీఆయన?" అంటూ ఊర్మిళ నడుం చుట్టూ చెయ్యివేసింది.

ఊర్మిళ అదిరిపడి, ఒకడుగు వెనక్కివేసి, చెయ్యి విడిపించుకోబోయింది.

ఈలోగా మోహిని, రెండో చెయ్యి కూడా ఆమె నడుం చుట్టూ వేసి దగ్గిరికి లాక్కుంది.

ఆశ్చర్యపడిపోతూ మోహిని కళ్ళల్లోకి చూసింది ఊర్మిళ. ఆ కళ్ళూ, ఆ చేతులూ తనకి బాగా పరిచితమే!

విరగబడి నవ్వుతూ, జడ ఉన్నపళంగా తీసి మంచంమీద పడేసి, "ఇప్పుడు చెప్పు ఎవరే మీ ఆయన?" అన్నాడు లక్ష్మణ్.

అవాక్కయిపోయి, గుడ్లప్పగించి చూస్తూ అలాగే ఉండిపోయింది ఊర్మిళ.

"మీరు స్త్రీ వేషం వేస్తే మీ అమ్మగారు కూడా గుర్తుపట్టలేరట గదా! నేనైతే చిటికెలో, చిటికెలో పట్టేస్తా! మీ రెంత, మీ వేషం ఎంత అని సవాల్ చేసావు గదా? ఏదీ పట్టు?" అంటూ విజయగర్వంతో ఆమెని ఒడిసి పట్టుకొని పైకెత్తాడు లక్ష్మణ్.

సిగ్గుల దరణి అయిపోయిన ఊర్మిళ, జగన్మోహనములైన చూపులతో పరాజయ మొప్పుకొని, చేతులలో ముఖాన్ని దాచేసుకొని, శయ్యమీద వాలిపోయింది. ఆరాత్రికి లక్ష్మణ్ వేషంచేత మాత్రమే స్త్రీగా మిగిలిపోయాడు.

—విశ్వనాథ పావనిశాస్త్రి

## ఓ కప్పు కాఫీ

### శ్రీహర్ష




"సార్! సార్! ఆకలిగా వుంది. ఏభై పైసలివ్వండి సార్! బన్నూ, టీ కొనుక్కుంటామ్" అని ఎవరైనా అడిగితే మా చెడ్డ కోపం వచ్చేస్తుంది. ఒక ముష్టివాడు ఎంత ఇవ్వాలో కూడా చెప్పడం మర్యాదస్తులకి అవమానకరంగా వుంటుంది. ఎవ్వరైనా పది పైసలు ఒక ముష్టివాడి చేతిలో పడేసి ధర్మార్థ కామ మోక్ష చతుర్విధ ఫలపురుషార్థ సిద్ధ్యర్థం అని అనుకుంటే ఫరవాలేదుగాని మరీ రూపాయలు, అర్ధలూ అంటే కోపం రావడం న్యాయమే. నిజానికి రూపాయి అడిగినా అంత కోపం రాదు. చిల్లర అడగడం మరీ దారుణం. చెట్లకి కాస్తున్నాయనుకుంటారా చిల్లర?

అసలు ముష్టివాళ్ళంటేనే అందరికీ చిన్నచూపు. ఒక ముష్టివాడు రెండో ముష్టివాడి విషయంలో సానుభూతి చూపించడు. అదీకాక రైలు దొంగలకీ ముష్టివాళ్ళకీ పిక్ పాకెట్సు వారికీ తమతమ జూరిస్‌డిక్షన్లు ఉంటాయట-పోలీసు వారికీ, జిల్లా అధికారులకిలాగ! ఆ పేటవాళ్ళక్కడా ఈ పేటవాళ్ళక్కడా తమతమ వ్యాపారాలు సాగించకూడదుట.

అలా అని అన్ని రకాల ముష్టిలూ హీనమైనవని అనుకోకూడదు. అందరినీ అలాగ చీదరించుకోడానికి వీల్లేదు.

"అంకుల్! అంకుల్! మా స్కూలు నాటకానికి మీరూ, ఆంటీ, మీ అనిల్, విశా అందరూ రావాలి. ప్లీజ్ అంకుల్!" అంటూ పక్క ఇంటి పట్వర్ధన్ గారి పమ్మీ వొచ్చి స్వీట్‌గా అడిగితే "ష్యూర్ బేబీ! తప్పకుండా వొస్తాం" అనడం నాగరికత కదా! ఆ వెంటనే ఆ చిట్టితల్లి పాకెట్‌లోంచి గులాబీ రంగు పుస్తకం తీసి "టికెట్ ఓన్లీ టెన్ రుపీస్ అంకుల్! మీకు నాలుగు చాలా? ఫ్రెండ్సుని తీసుకొస్తారా?" అంటూ వేళ్ళు చాచి నాలుగు వసులెంతో ముద్దుగా కదిపెట్టి ఆ టికెట్లు ఇవ్వగానే నలభై రూపాయలిచ్చి థేంక్సు కూడా చెప్పాలి. అదీ కల్చరంటేన్నూ. అంతేగాని "అదా తల్లీ

27వ పేజీలో


# LAKSHMI PALACE

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

WE CARRY:

* GROCERIES
* SAREES
* SMALL ELECTRICAL 110/220 VOLTS APPLIANCES
* JEWELERY & 24 KT. GOLD

VIDEO RENTALS IN HINDI, TAMIL, TELUGU, KANNADA, MALAYALAM, PUNJABI AND BENGALI MOVIES AT ATTRACTIVE RATES.

WE HAVE THE LATEST MOVIES.

STORE HOURS: WEEKDAYS 5-8 P.M. SAT. 12-6 P.M. SUN. 12-5 P.M

(201) 227-3564



CORALS, PEARLS , JADE , CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

# NEETHA CORALS

IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 718-779-2947
34-36 , 70 TH STREET
JACKSON HEIGHTS, NY 11372

* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

ఓ చెప్పుకొండి ...(26 వ పేజీ తరువాయి)

నీ ఎత్తూ, నలభైకి ఎసరు పెరదామను కున్నావా? ఆ యమబోరు నాటకానికి కారు అరగతీసి పెట్రోలు తగలేసి మేమందరమూ రావాలా? మీ స్కూలు వాళ్ళు మీకు వృత్తి విద్య ఇలాగ నేర్పుతున్నారా?" అని అనుకోకూడదు. అనడం మాట సరేసరి.

చైల్డ్ లేబర్ కి వియుద్ధంగా చట్టం వుంది-దానివల్ల ఎవరికీ నష్టం లేదనుకోండి. కాని అది అప్రస్తుతం. ఇరవై రకాల ఫీజులు నెలనెలా కట్టించుకుంటూనే ఈ చిట్టివాళ్ళ చేత బలవంతంగా వసూళ్ళు చేయించడం గురించి ఏ చట్టమూ లేదు. ఉన్నా లాభం లేదు. వాళ్ళచేత చేయించేది బాలముష్టి.

మనకి ప్రియమైన బెంగాల్ లో పూజ అంటే దేవీ పూజ అని మాత్రమే అర్థం. దసరాలన్నమాట మనవేపు. రామనవమికీ కృష్ణాష్టమికీ చిన్న భక్తులూ పెద్ద భక్తులూ రశీదు పుస్తకాలూ నవ్వుముఖాలూ వేసుకుని చందానికి వొచ్చి ఏదో పట్టుకెడతారు. కలకత్తాలో అలా కాదు. అక్కడ భక్తీ ఎక్కువే. భక్తులూ ఎక్కువే. పారా అన బడే వాడలో రకరకాల పూజా సంఘాలు ఉంటాయి. వాళ్ళు రెండు వారాలపాటు అతి భక్తిగా ఇంటింటికీ వెళ్ళి పూజ కోసం చందాలు వసూలు చేస్తారు. ఇక్కడ ఎవరైనా అలాటి చందాలకి వొస్తే ఎంత ఇవ్వడమా అని ఆలోచనా వొచ్చినవారి స్టేటస్నూ మనశక్తీ అన్నీ ఆలోచించాల్సి ఉంటుంది. కాని కలకత్తాలో ఆ బాధ ఉండదు. మీ కెందుకండీ ఆలోచనా శ్రమానూ? మేం ఉన్నాంగా అన్నట్టు ఆ వొచ్చిన బృందంవారు సంకరింపులు త్వరగా ముగించేసి రశీదు రాసి ఇచ్చేస్తారు. బ్లాక్ లెస్ అన్నమాట. దైవకార్యం కనక వాదనలు ఉండవు. చెప్పినట్టూ చందాలివ్వక పోతే అమ్మకి కోపంవొస్తుంది. వాళ్ళ వాహనం సైర్లు కోతపడతాయి. అద్దాలు పగులుతాయి. పని మనిషి రాజీనామా ఇస్తుంది. పాలవాడు పాపాలవాడి ముఖం చూడడు. దైవ మహిమ అలాంటిది. నవ్వుతూ అడిగిన చందా నవ్వుతూ ఇచ్చెయ్యడమే. వందే మాతరమ్. అంతే.

సీతారామ్యంవదా: అంటూ పంతులొస్తే గిన్నెలో ఇన్ని బియ్యం వేసే రోజులు పోయాయి. పంతుళ్ళకి తీరుబడే లేదు. అంతంత సంస్కృతం మాటలు అనే ఓపికా లేదు.

నిజానికి అవసరమూ లేదు.


విజ్ఞానం, ఆర్థిక పరిజ్ఞానం లాంటివి బాగా వృద్ధిలోకి వొచ్చాయి. అలాగే ముష్టి పద్ధతులూనూ. అర్థరూపాయి అడిగితే తప్పుగాని ఆరు వొందల కోట్ల డాలర్లు కావాలంటే ప్రత్యేక విమానంలో మీటింగు కెళ్ళి అడగొచ్చును. ఎన్నికలు వొస్తే లక్షల్లో వసూలు చెయ్యొచ్చును. రాజస్తాన్ వరద బాధితుల కోసము, రామేశ్వరం చలి బాధితులకోసమూ విరాళాలు వసూలు చెయ్యొచ్చును. అది నేషనల్ ఇంటిగ్రేషన్. రోజుకి లక్ష వసూలు చేసే హీరోగారు అగ్ని పీడితుల కోసం జోలి పట్టి ముష్టి ఎత్తితే అది త్యాగమూ హీరోయిజమూను. వాళ్ళ చర్యలన్నీ సినిమాలు తీసి టిక్కెట్లు అమ్మి చూపెడతారు. వారి ఫొటోలు వేసి వ్యాసాలు రాస్తారు.

రెడ్ క్రాస్ అయినా ఆర్మీ డే అయినా అంధుల దినమైనా చందా వసూళ్ళు ఒక కళగా చేసే వారున్నారు. కలకలలాడే అమ్మాయిలు డబ్బాలు పట్టుకొచ్చి కోటుకో బుష్షర్ట్ కో తమ కరకమలాలతో ఫ్లాగ్ తగిలిస్తూ చిరునవ్వుతో డబ్బా చాపితే కాదనడం మన తరమా? బాప్పరస్!

మూడు నోట్లుగా ఆరు కాసులుగా ముష్టి వర్ధిల్లాలి!

అనుభవసారం

ఏడవ తరగతి కుర్రాళ్ళను క్రికెట్ ఆట గురించి వ్యాసం రాయమన్నారు క్లాసులో. ఓ కుర్రాడు ఐదు నిమిషాలు కాగానే కాయితం మడిచి మాష్టారికిచ్చేసి గబగబా వెళ్ళి పోయాడు. మడత విప్పి చూస్తే అందులో ఇలా వుంది—" వాతావరణం సరిగా లేనందున ఆట వాయిదా వేయడమైనది"





Professional Quality Transfer of VIDEO TAPE through

# DIGITAL SYSTEM

(From PAL (for India/Pakistan) to NTSC (for U.S./Canada) or NTSC to PAL)

FREE PICK-UP and FREE DELIVERY DOOR-TO-DOOR ANYWHERE IN THE U.S./CANADA AT NO EXTRA CHARGE.

Transfer done at very competitive rates.

NO FLICKERING • NO COLOR DROP • COPY AS GOOD AS THE ORIGINAL




**Ask for Sam**

**R.K. VIDEO DUB INC.**

60-15 Roosevelt Ave., Woodside, N.Y. 11377

CALL TOLL FREE 1-800-851-8514 (Outside N.Y. State)

IN N.Y. STATE, CALL

(718) 639-2881 • (718) 779-5144 • (718) 429-2757

IN CANADA, CALL TOLL FREE 1-800-263-8181

Ask for Rita or John

IN FLORIDA, CALL (305) 372-9443



PAUL R. RAJAN

ATTORNEY AT LAW

*Real Estate
*Personal Injury
*Corporate Law
*Commercial Law
*Wills & Trusts
*Estate Planning
*Matrimonial
*Immigration
*Tax

195 MAIN STREET
METUCHEN, NJ 08840
(201) 321-1991

233 BROADWAY, SUITE 771
NEW YORK, NY 10279
(212) 406-3923

EVENING & WEEKENDS APPOINTEMNTS AVAILABLE

## బాబ్జి ధ. సం

ఆ రోజు తెల్లవారగట్ల నాలుగు గంటల సమయంలో మా పాడి గేదె ఈనింది. అందరం- అంటే నేనూ, మా శ్రీవారూ, మా అత్తగారూ ఆ గేదె దగ్గరే కూర్చుని, ఆ గేదె గొప్పతనాన్ని, అందాన్ని, అపుడే భూమ్మీద పడిన చిన్నారి దూడ అందాన్ని వర్ణించుకుంటూ వాటికి పరిచర్యలు చేస్తూ కూర్చున్నాము.

ఈ లోగా భళ్ళున తెల్లవారింది- మూడు నిండి నాలుగేళ్ళప్రాయంలో ఆరోజే అడుగు పెట్టిన మా తొలికడుపు పంట అయిన పుత్ర శేఖరుడు 'బాబ్జీ' — "అమ్మా" అంటూ ఏడుపులాంటి పిలుపుతో మమ్మల్ని వెతుక్కుంటూ గేదె ఈనిన చోటికి వచ్చాడు.

"రేయ్ బాబ్జీ చూడరా! మనింటికి ఈ రోజు ఇంకో కొత్త చుట్టం వచ్చింది— ఛ-ఛ- చుట్టం కాదురా-మనవాడే-మనలో ఒకడు. ఈరోజు నుంచి ఈ చిట్టిదూడతో కలుపుకొని మొత్తం ఆరుగురం అయ్యాము రా మనింట్లో" — అన్నాను.

బాబ్జీ కళ్ళు విశాలంచేసి దానివంక చూచి, "ఎవలమ్మా ఇది- ఎక్కడ తెచ్చావు- బలె బాగుంది బుల్లి గేది" అంటూ దాన్ని చేత్తో తడుముతూ ఆనందిస్తూ ప్రశ్నించాడు.

"ఎక్కడ నుంచో తేవడం కాదురా నాయనా? ఇంతకాలం ఇది మనింట్లోనే వుంది మనక్కనిపించకుండా - ఇదిగో ఈ పెద్ద గేదె వుంది చూడు- దీని పొట్టలో దాగి వుంది ఇన్నాళ్ళు - ఈ రోజు బయట కొచ్చింది. ఈ పెద్ద గేదె ఈ దూడకు అమ్మ అవుతుంది-" అన్నాను.

"మరి నువ్వుకూడ అమ్మవే కదమ్మా నాకు"—అన్నాడు బాబ్జీ. "అవున్నా- నేను నీకు ఎలా అమ్మనో- అలాగే ఈ దూడకు ఈ గేదె కూడా అలాగే అమ్మ అవుతుంది" అంటూ వివరించాను.

వాడు గేదె పరిమాణాన్ని, దాని పొట్టను- దాని కడుపునుంచి వచ్చిన దూడను ఎగాదిగా పరీక్షగా చూచి, గిరుక్కున తలతిప్పి నా వంక దీక్షగా చూచి తలవంచుకొని వాణ్ణి వాడు చూచుకొని, "అమ్మా! మరి నేను నీ కడుపు నుంచే వచ్చాను కదూ!-" అన్నాడు.

"అవును నాన్నా! మరి మీ యమ్మను నేనే కదా! కనుక నువ్వు నా కడుపునుంచే వచ్చావు—ఎలాగైతే గేదె కడుపు నుంచి దూడ వచ్చిందో అలాగ."

"మరయితే నాన్న ఎప్పుడు నానమ్మను 'అమ్మా!' అని పిలుస్తాడెందుకు" అన్నాడు. "మీ నాన్నగారు మీ నాయనమ్మ కడుపున పుట్టారు గనుక-" అని జవాబిచ్చాను. వెంటనే బాబ్జీ మావారి వంకా, మా అత్తగారి వంకా మార్చి మార్చి చూచి "అన్నీ అబద్ధాలే— ఇంత పెద్ద నాన్న అంత చిన్న నానమ్మ కడుపు నుండి ఎలా వస్తాడు?"— అంటూ లేచిపోయాడు. అందరం తెల్లమొహాలేశాము.

—దేవీ కిషన్

## నీ కథ నువ్వు కానీ!

మాది చిన్న పల్లెటూరు. అందరూ ఏటా వుత్సాహంగా గణపతి నవరాత్రులు, దేవీ నవరాత్రులు మా ఊళ్ళో జరుపుకుంటారు. నవరాత్రులలో పందిట్లో నాటకాలు, బుర్రకథలు, పురాణ కాలక్షేపాలు జరుగుతుంటాయి. ఈ సంవత్సరం దేవీ నవరాత్రులకి ఆ రోజున "ప్రతిభా నాట్య మండలి" వారి "వీర బొబ్బిలి" నాటకం. నటకులంతా ప్రొద్దుట పది గంటలకే చేరుకున్నారు. ఉన్నట్లుండి సాయంకాలం ఆరు గంటలకి పాపారాయుడు వేషం ధరించే నటుడికి నూటనాలుగు డిగ్రీల జ్వరమొచ్చింది. నాట్య మండలి వారికి కంగారు పుట్టింది. ఈ గండం గడిచేదెట్లాగ? ఊళ్ళో వాళ్ళంతా నాటకం ఆగిపోతుందేమోనని భయపడుతున్నారు. పొరుగూళ్ళనుంచి కూడా జనం తండోప తండాలుగా వచ్చారు. వాళ్ళతో బాటుగా పోలయ్య కూడా ఒచ్చాడు. అతడప్పుడప్పుడు వీధి నాటకాల్లో చిన్నచిన్న వేషాలేస్తుంటాడు. ఊళ్ళోవాళ్ళకిగాని నాట్యమండలి వారికి గాని దిక్కుతోచటం లేదు మెల్లిగా పది మంది పెద్దలు పోలయ్య చుట్టూ చేరి పాపారాయుడు వేషం వెయ్యటానికొప్పించారు.

రాత్రి తొమ్మిదిన్నర దాటింది. జనమంతా పందిట్లో చేరేరు. నాటకం మొదలైంది. సాగుతోంది. సందర్భానుసారంగా యుద్ధంలో రంగారావు, వెంగళరావు మరణించిన అనంతరం తాండ్ర పాపారాయుడు (పోలయ్య) స్టేజిమీది కొచ్చాడు. రాచరికపు దుస్తులు, బుగ్గమీసాలు, చింతనిప్పుల్లాంటి కళ్ళతో కత్తి తిప్పుకుంటూ "పులి, బొబ్బిలి పులి, నేనే తాండ్ర పాపారాయుడ్ని! ఏడీ విజయరామరాజు? ఆ నీచుడెక్కడ? శత్రువులతో చేతులు కలిపి, వీర బొబ్బిలిని నాశనం చేస్తావా? నేటితో నీ ఆయువు మూడింది నీ గుండె చీల్చేస్తా! రక్తం తాగేస్తా, నిన్ను నరికి పోగులెడతా, ఇదిగో! యీ కత్తి నీ గుండెల్లో దిగుపోతుంది. రా! రా! విజయరామరాజా! రా!" అని అరిచాడు.

ఆతర్వాత ఏం చెప్పాలో, ఏం చెయ్యాలో పోలయ్యకి తోచలేదు. కర్టెను దగ్గర కెళ్ళి నిలబడ్డాడు. ప్రాంప్టరు మాట అతనికి వినపడలేదు "ఆ తర్వాత ఏమంటాడు?" అని పైకే అనేశాడు పోలయ్య. ఆ మాట అందరికీ వినపడింది.

ఆ వూరి పెద్దకాపు ముందు వరసలోనే వున్నాడు. "ఆడే మంటే నీకెందుగ్గాని, నీ కత నువ్వు కానియ్యేసే" అన్నాడు.

అందరూ ఘొల్లుమని నవ్వేశారు.

—డి. వి. శ్రీరామమూర్తి

With Best Compliments From

"NAMASTE" WELCOME TO.

DELHI PALACE
INDIAN CUISINE

When you are shopping at 74th. Street (Jackson Heights) Shopping Center Please visit our CUISINE for delicious hot/cold food.

37-33 74 STREET, JACKSON HEIGHTS, NEWYORK-11372 TELE:- (718)507-0666

**LUNCH DINNER CATERING TAKE OUT ORDERS**
**BIRTHDAY PARTIES BUSINESS LUNCHEONS**

**Special Luncheon Mon - Fri : 12 - 4 p.m.**

**VEGETARIAN THALI - $ 3.75** **NON-VEGETARIAN THALI - $ 4.25**
**SOUTH INDIAN THALI - $ 4.75** **TANDOORI MIXED GRILL - $ 5.25**

WEEKEND LUNCH MENU
**Weekend Special SAT & SUN : 1 - 4 p.m.**

*1. SOUTH INDIAN SPECIAL*
*Choice of any Appetizers, Dosa/Uthappam, sambar, chutney* $ 5.75

*2. VEGETARIAN THALI*
*Choice of Alu Cholay/Mixed Vegetables Alu mutter, Masala, Dal Raita, Rice Pulao/Roti, Pickles, Papad* $ 4.75

*3. NON-VEGETARIAN THALI*
*Choice of Lamb/Chicken/Beef Curry, Mixed Vegetables, Raita, Rice/Chapathi/Poori, Pickles, and Papad.* $ 5.75

*4. TANDOORI MIXED GRILL*
*Tandoori Chicken, Chicken Tikka, Sheekh Kabab, Dal, and Chapathi/Poori.* $ 6.75

*These prices for carry out orders only: Full catering service available for slightly more.*

Newsday eats
"Lovingly prepared Indian food"
—Sylvia Carter/July 20, 1983

## ANSWERS TO THIS MONTH'S QUESTIONS (from page no

1. Col. Muammar Qaddafi, the leader of Libya is the only modern chief of state whose personal bodyguards are all women. They are known as Green Nuns and are frantically devoted to their leader.
2. Johnson Wax, a division of S.C.Johnson & Son Inc, first introduced the original Raid (roach killer) 30 years ago and decided to hold a 'birthday party' along Columbus Ave, Manhattan. They used a new fumigator roach killer free in some apartments as a part of their promotion-sale. In one apartment, they collected 14,911 roaches and set up a world record !
3. Jaguar is the largest cat found in the Americas. Its prey ranges from deers to frogs. Although it is an excellent climber, it usually stalks its prey on the ground. It prefers swamps or dense forests. It can run or walk upto 50 miles in a day. Tigers and lions are not native to USA.
4. You must have guessed this one right ! New York State was the wiretap capital of the nation last year with 216 court ordered wiretaps. New Jersey was the 2nd with 194 and Washington, DC, only 3rd with 154 !
5. France with 64.8 billion KW, Belgium with 59.8, and Taiwan with 52.4, USA with 16.0, USSR with 11.0, India 2.0 (all numbers in billion KW) are some of the statistics reg. nuclear power users.
6. India joined the nuclear club with its first atom bomb explosion on May 18th 1974 in Rajasthan desert (underground test). It produced a crater of 200' and 200' deep and the US Atomic Commission verified the facts.
7. Guillotone was first used in Italy centuries before the French !
8. Recently the World Press concluded that Mr and Mrs Marcos, the former President and First Lady of Phillipines are presently the richest couple in the world. Although their exact wealth has not been disclosed, the known figures so far, has left others far behind.
9. At age 46, Jack Nicklaus recently won the Masters Golf Tournemnt.
10. You know this friendly but scary creature - the roaches !
11. The late Senator Humphrey introduced the first Peace Corps bill in Congress in 1957. He did not succeed then. But in 1961, with President Kennedy in Chair, it rapidly went thro' Senate.
12. Florida financier, Victor Posner, Chairman of DWG Corp was paid 12.7 mil as bonus, salary, compensation etc in 1985, although the Corp itself earned less than half of what it paid him as its earnings. Lee Iacoca, is the 2nd highest paid with 11.426 mill dollars. He is Chrysler Chairman.
13. An isogram is a word in which every letter is different. The longest dictionary example is "Dermatoglyphics" (the science of fingerprints). The word "Uncopyrightables" is longer but is not seen in any dictionary! The hypothetical trade name "Schultz Baking Powder" is still longer !
14. The first railroad in America ran between Albany and Schenectady, a distance of 11 miles in .
15. Martin Van Buren, the eighth President of USA was the first person born in America to be elected President. He was also the first chief executive for whom "Hail to the Chief" was played.
16. In 1953, when the fare rose from 10 cents to 15 cents.
17. The busiest subway station is Grand Central (more than 32 million passengers a year) followed by Times Square (24 millions), 34th St & 6th Ave (23.4 millions) and Penn Station (17.7 millions).
18. The Peony plant. Greeks named it as 'Gift of God' and the Chinese called it as 'Queen of Flowers'. The flowers are strewn in the paths of bridal couples in Belgium.
19. Believe it or not, the concept of newsmedia was conceived and started by the great Roman Emperor, Julius Caeser in 59 B.C. ! Handwritten copies of the 'newpaper' were distributed free at street corners, and they contained information about Roman laws, Court decisions, industrial output, trade, expected date of arrivals of ships etc.
20. 'Diario di Roma' first printed in Feb 1829 in Italy was only one column wide, which measured 2.7" by 4.3" and was published with Pope's permission.

తానా వార్తలు:

Telugu Physicians of North America is organizing a seminar on Primary Care Medicine Update: 1986, July 24-26, '86 at Ravindra Bharati, Hyderabad. Purpose is to update and improve the medical knowledge and skills of practicing Primary Care physicians and to develop channels of communication and to foster friendship between them, health care planners and TPNA. For Info: Dr. Sankaram (714) 646-5161 (Res.) (714) 848-3755 (Off) or Dr. Prasad (213) 402-3220 (Res.) (714) 772-6116 (Off).

# DIRECTORY OF TELUGU PHYSICIANS IN NORTH AMERICA

**TANA Physicians, an autonomous body of the Telugu Association of North America invites all Telugu Physicians to fill in and send the following information for the purpose of publishing a national directory.**

NAME: (Last) ____________ First ____________

SPOUSE: ____________

(If also an M.D., send separate form)

ADDRESS: (Res.) ____________

ADDRESS: (Off.) ____________

PHONE: (Res.) ____________ (Off.) ____________

Medical School ____________

Year of Graduation ____________

Specialty ____________

Do you wish to participate in Indo-U.S. Physician Exchange program in Andhra Pradesh?

☐ Yes ☐ No

Do you wish to donate for ☐ equipment ☐ journals ☐ scholarship ☐ other to medical institutes in Andhra Pradesh?

Suggested voluntary contribution $5 to defray the cost of printing.

Clip coupon and mail to Dr. R. Sankaram, M.D., Chairman TANA Physicians, 1301 Galaxy Drive, Newport Beach, CA. 92660. Tel.: 714-646-5161.


# KAMALA ENTERPRISES

## INDIAN GROCERY STORE

(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901
(201) 246-8262
Y.S. MURTHY

- Full Line Of Indo-Pak And West Indies Groceries
- Gold (Bangles, Coins & Chains)
- Jewelry (Semi-Precious Stones, Crystal, etc.)
- Sarees
- Video Movies (Tamil Telegu,
- Malayalam & Hindi Movies For
- Rent From $1.00 A Day
- Fresh Vegetables Every Week Including Karive Paku

కరివేపాకు

- **OUR PRICES CAN'T BE BEAT**

CHECK OUT OUR "SALE PRICES" ON SELECTED ITEMS EVERY WEEK.

- ASK FOR OUR MONTHLY PAYMENT PLAN AT NO INTEREST.

**OPEN SEVEN DAYS A WEEK**
**RAIN OR SHINE**
**STORE HOURS:**
MONDAY THRU FRIDAY
10 A.M. TO 8:30 P.M.
SATURDAY & SUNDAY
8:00 A.M. TO 8:30 P.M.
Conveniently Located

SPECIAL

FOR $30.00 purchase Small S.S. Tumbler
FOR $60.00 purchase large Stainless Steel Glass
CALL FOR DELIVERY INFORMATION.

## LIFE INSURANCE - HOW MUCH AND WHAT TYPE?

BY DAMA VENKAIAH *

A. HOW MUCH?

The amount of insurance protection needed may be decided by any or some of the following approaches.

1) Needs approach- Typical American family with non-earning or low earning spouse and dependent children understand the needs appraoch easily as they can visualise the college education expenses and living expenses to which they were accustomed to. Many are eligible for limited social security benefits as long as there are minor children in the family. The writer is familiar with 5 deaths in New York City area during the past year and the way the families are forced to adjust.

2) Worth approach- Most people do not analyse this approach and hence loose the opportunity to use the insurance benefits to whatever the cause nearer to them. A promissing 35 year old currently making $75,000/year is likely to make an average $100,000/year during the next 30 years. After income producing expenses and income taxes he takes home at least $60,000/year or $1,800,000 in life time. Since this is future income the current equivalent may work to any where between $500,000 and $600,000 with suitable discount factors.

3) Estate Tax approach- While most beginers do not appreciate this, most established and well to do understand this better. Some one who has $2,000,000 or more net worth will be disappointed to realise that their loved ones or a favorite charity inherits less than half or even none in some cases. Any estate planner worth the name would recommend sizeable insurance protection for the orderly transfer of the estate. Already a few aggressive enterprenuers among us died leaving unmanageable debts behind with little or no insurance.

As a rule of thumb most economists advise an insurance protection of at least 5 to 8 years earnings.

B. WHAT TYPE?

Most of the currently available policies may be classified as: 1) TERM 2) ENDOWMENT 3) WHOLE LIFE 4) VARIABLE LIFE

The best of the above is time tested whole life or cash value policy. But its premium is much higher than Term insurance to start with. Most of our members are sophisticated and after necessary calculations believe they are better of with Term insurance. But do not act fast and meanwhile things go wrong for some. One of the famous insurance solgans

"IF YOU DO NOT HAVE A PARACHUTE WHEN YOU NEED, YOU MAY NEVER NEED ONE"

More often delays occur because either it is considered expensive or desire to shop around. There are over 2000 companies in the country and over half of them are around more than 100 years and none ever went bankrupt.

Cost: Most term policies are very inexpensive to start with. Once protection is in place shopping around, changing and exchanging can be done later. Term insurance cost range is given below:

| Male | $1000,000 | $250,000 | $500,000 | $1,000,000 |
|---|---|---|---|---|
| 30 | $94-124 | $198-258 | $360-480 | $ 595-925 |
| 35 | 95-129 | 202-270 | 375-505 | 615-975 |
| 40 | 120-164 | 265-358 | 480-680 | 785-1325 |
| 45 | 152-245 | 320-560 | 585-1085 | 1015-2135 |
| 50 | 203-361 | 475-850 | 655-1665 | 1285-3295 |

As mentioned earlier all companies have lived to their expectation of protection but premiums variations are due to number built in concepts such as renewable or non renewable; convertible or non-convertible; premiums in 2nd and later years etc. Financial planners recommend between 7 and 12% of income as the optimum life insurance premium for most people. Life insurance premium are NOT tax dedcutible and also the Death proceeds are received TAX free. BY proper planning even Estates Taxes (on insurance proceeds) may be avoided.

Insurance in pension plans is away to buy with the Tax deductible dollars. Consult your advisor. A detailed explanation is beyond the scope this article.

*Tax, Insurance and Pension consultant

# COME SEE INDIA THROUGH OUR EYES.



India. Exotic. Mysterious. A land like no other.

White tigers. Pink cities. Sacred rivers. Enchanted days and nights.

The incredible variety of India is matched only by the incredible variety of Air-India tours.

Tours to match your desires and interests.

We have a lot more tours than anyone else because, obviously, no one knows India like we do.

Ask your travel agent or fill in this coupon.

We'll be seeing you.

**AIR-INDIA**
400 Park Avenue, New York, NY 10022
Tell me all about your India tours.

Name ______________________

Address ______________________

City, State, Zip ______________________

Phone ______________________

My travel agent is ______________________

**The Festival of India is coming to the USA in 1985-1986**

**एअर इंडिया AIR-INDIA**

TOLL-FREE RESERVATIONS
Continental U.S. 800-223-7776; N.Y. City 212-751-6200